తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-03- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 68 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# కాంగ్రెస్ మాత్రమే మోదీని కుర్చీ నుంచి దింపగలదు

- మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్ ప్రయత్నించారు
- 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య
- బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి




న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తన కుర్చీ వదులుకోవడానికి సిద్ధంగా లేరని విమర్శించారు. 75 ఏళ్లు నిండిన వారిని పదవి నుంచి వైదొలగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చెప్పినా మోదీ ఎందుకు వినడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

మిగతా 2లో



## కోర్టు కేసుపై స్పందించిన మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్‌తో సహా నటి సమంత విడాకుల అంశంలో సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మాజీ మంత్రి కేటీఆర్ పరువునష్టం దావా కేసు వేశారు. ఈ మేరు విచారణ జరిపిన నాంపల్లి కోర్టు..

2లో

## ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం

- బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావు
- పోలవరం బనకచర్లకు పర్యావరణ అనుమతి లేదు
- గులాబీ నేతలు పబ్లిసిటీ కోసం మాత్రమే ఆరోపణలు చేస్తున్నారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలవరం బనకచర్లకు పర్యావరణ అనుమతి లేదని, వ్యతిరేకించిందని గుర్తుచేశారు. శనివారం తెలంగాణ





సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్ చేశారు.

మిగతా 2లో

## ప్రభుత్వ సొమ్ము తిన్నవాళ్లను తిరిగి కక్కిస్తాం..

- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారు
- మహేష్ గౌడ్ స్ట్రాంగ్ వార్నింగ్

సంగారెడ్డి, (తెలంగాణ ముచ్చట్లు)



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు.

2లో

## బీసీ రిజర్వేషన్‌లు తగ్గించేందుకు కాంగ్రెస్ కుట్ర

### కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు): కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం

2లో

## పురుగుల మందుతాగి మహిళా కానిస్టేబుల్ సూసైడ్!

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సాధారణంగా ప్రజలకు కష్టాలు వస్తే పోలీసుల దగ్గరకు వెళ్తారు.. కానీ ఆ పోలీసులకే కష్టం వస్తే వాళ్లు ఎవరకి చెప్పుకుంటూరు.

2లో





తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్ మాత్రమే మోదీని కుర్చీ నుంచి దింపగలదు

(మొదటి పేజీ తరువాయి)




2001 నుంచి మోదీ కుర్చీ ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. అద్వానీ, మురళీ మనోహర్‌జోషికి వర్తించిన వయసు మోదీకి వర్తించదా? అని నిలదీశారు. మోదీని వచ్చే ఎన్నికల్లో కుర్చీ నుంచి దించేది రాహుల్ గాంధీ మాత్రమేనని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో మోదీని ఓడిస్తామని హెచ్చరించారు. మోదీని ఓడిస్తాం, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుతామని ఉద్ఘాటించారు. ఢిల్లీలో సీఎం రేవత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. శనివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని సీఎం రేవంత్‌రెడ్డి నొక్కిచెప్పారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని అభివర్ణించారు. బీజేపీతో సహా అన్ని పార్టీలూ అధికారంలో లేకపోతే ఇంటికే పరిమితమని విమర్శించారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్‌ది ప్రజాపక్షమేనని ఉద్ఘాటించారు. పాకిస్థాన్‌పై యుద్ధం చేసి తూర్పు పాకిస్థాన్‌ని విడదీసింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. దేశం కోసం తన ప్రాణాన్ని కూడా ఇందిరాగాంధీ త్యాగం చేశారని కొనియాడారు. స్వాతంత్ర్యం రాకముందే కాంగ్రెస్ పార్టీ ఉందని తెలిపారు. బీజేపీ నేతలకు గుర్తు చేస్తున్నా.. బ్రిటిష్ వాళ్లతో పోరాడి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందే కాంగ్రెస్సే అని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఇందిరాగాంధీ పాకిస్థాన్‌పై యుద్ధం ప్రకటించి పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేసి కాళీకామాత అవతారం ఎత్తారని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదుల నుంచి దేశాన్ని ఇందిరాగాంధీ రక్షించారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల పోరులో మరణించారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో మోదీ, బీజేపీని కాంగ్రెస్ ఓడిస్తుందని తెలిపారు. 2004 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వచ్చినా సోనియాగాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని గుర్తుచేశారు. ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత సోనియాగాంధీదని ప్రశంసించారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలనుకుంటే ఎప్పుడో అయ్యేవారని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్ అమలు చేసి చూపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని తెలిపారు. రాహుల్‌ను ప్రధానిని చేసేవరకు కాంగ్రెస్ శ్రేణులు కలిసి పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని నొక్కిచెప్పారు. సామాజిక న్యాయం కోసం కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లకు మించి గెలవదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా రాహుల్ గాంధీ వెంట ఉంటారని ఉద్ఘాటించారు. మోదీ నుంచి దేశాన్ని రక్షిస్తామని తెలిపారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కోర్టు కేసుపై స్పందించిన మంత్రి కొండా సురేఖ

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి కొండా సురేఖపై ఈనెల(ఆగస్టు) 21వ తేదీలోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. అయితే కోర్టు తీర్పుపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. తన కేసుకు సంబంధించి గౌరవ కోర్టు కాగ్నిజెన్స్ తీసుకొని ముందుకెళ్లాలని స్పష్టం చేసిందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. తనకు ఈ దేశ న్యాయ వ్యవస్థ మీద అపారమైన గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. ఈ కేసులు, కొట్లాటలు తనకు కొత్త కాదని... తన జీవితమే ఒక పోరాటమని ఉద్ఘాటించారు. ఏ కేసులో అయినా గౌరవ కోర్టు కాగ్నిజెన్స్ తీసుకోమని చెప్పడం సర్వసాధారణమని.. ఇది జరిగి రెండు రోజులు అయిందని గుర్తుచేశారు. కొండా సురేఖ పేరు అనగానే ఎంతటి ఉత్సాహం అంటే కొంతమంది రిపోర్టర్లు తన కేసులో కోర్టు తీర్పు ఇచ్చిందని రాస్తున్నారని.. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. చివరిగా తాను చెప్పేది ఒకటేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)



తానే స్వయంగా తన లెటర్ హెడ్‌పై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశానని స్పష్టం చేశారు. బనకచర్లను ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. బనకచర్లపై తమ స్టాండ్ క్లియర్‌గా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని.. గులాబీ నేతలు పబ్లిసిటీ కోసం మాత్రమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. బీఆర్ఎస్ గాలి మాటలు తప్ప వాస్తవం లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఎంతటి పోరాటానికి అయినా తాము సిద్ధమని ఉద్ఘాటించారు. కేంద్ర బీజేపీతో టీడీపీ పొత్తు ఉందని మంత్రి నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పోలవరం బనకచర్ల ఇల్లీగల్ ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

# ప్రభుత్వ సొమ్ము తిన్నవాళ్లను తిరిగి కక్కిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్నవాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్‌లు తగ్గించేందుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)



రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.

ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. ఇవాళ(శనివారం ఆగస్టు 2) ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు కిషన్‌రెడ్డి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. రాష్ట్రంలో ముస్లింలకు అమలవుతున్న 4శాతం రిజర్వేషన్‌లు తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# పురుగుల మందుతాగి మహిళా కానిస్టేబుల్ సూసైడ్!

(మొదటి పేజీ తరువాయి)

కొందరు సమస్య తీవ్రతను బట్టి తెగించి పోరాడుతారు. ఉన్నాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకుంటారు. కానీ మరికొందరు ఆ సమస్యలను ఎదుర్కొలేకా ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. తాజాగా రాచకొండ పీఎస్ పరిధిలోనూ ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. ఒక మహిళా కానిస్టేబుల్ కుటుంబ కలహాలతో ఇంట్లో పరుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిరది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2020 బ్యాచ్‌కు చెందిన (28) మనీషా గత ఐదేళ్లుగా మీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తోంది. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో వారం రోజుల క్రితం నంది హీల్స్ లోని తన ఇంట్లో మనీషా పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఇంట్లో అపస్మార్క స్థితిలో పడిపోయి ఉన్న మనీషాను చూసిన కుటుంబ సభ్యులు వెంటనే నాపంల్లిలోని కేర్ హాస్పిటల్‌కు తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. అయితే గత వారం రోజులుగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మనీషా తాజాగా ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తన భర్త వేధింపుల కారణంగానే మనీషా ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని కుటుంబసభ్యులు, పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి

- **కరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులు తీసుకొచ్చింది**
- **ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని ప్రపంచానికి నేర్పించింది**
- **మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


కరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులు తీసుకొచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించిందని తెలిపారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో జరిగిన మహిళా యోగా పోటీల కార్యక్రమానికి హరీశ్‌రావు ముఖ్యమంత్రిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియాలు కట్టడం కాదని.. ప్రజల జీవన ప్రమాణాలు మారాలని అన్నారు. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట అని వ్యాఖ్యానించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి అని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమవ్వాలని కోరారు. ఆరోగ్యమే మహా భాగ్యమని పెద్దలు అన్నారని.. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.




పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసి.. ఆన్‌లైన్ గేమ్స్ మొదలు పెట్టారని హరీశ్‌రావు అన్నారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇస్తున్నారని.. పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదని హితవుపలికారు. యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందని అన్నారు. యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చని తెలిపారు. మంచం మీద పడ్డాక ఎంత బాధపడ్డా ఏం రాదని అన్నారు. అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలని సూచించారు. ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలన్నారు. జంక్ ఫుడ్ తినవద్దని సూచించారు. మితమైన ఆహారంతోనే అమితమైన ఆరోగ్యమని అన్నారు. యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుందని చెప్పారు. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారని అన్నారు. సిద్ధిపేట ఈ రోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.

# థియేటర్లలో బాణాసంచా కాలిస్తే కేసులు

**ఆవరణలో బోర్డులు ఏర్పాటు చేసిన మేనేజ్‌మెంట్లు**



**హైదరాబాద్:** ఆర్టీసీ క్రాస్ రోడ్ సినిమా థియేటర్ల ఆవరణల్లో బాణాసంచా కాలిస్తే పోలీసు కేసులు పెడతామని మేనేజ్‌మెంట్లు హెచ్చరించాయి. ఈ మేరకు ఆయా థియేటర్‌ల ఆవరణల్లో వాల్‌పోస్టర్లు, బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాయి. గతేడాది డిసెంబర్ 4వ తేదీన రాత్రి ఓ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన దుస్సంఘటన నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని అన్ని సినిమా థియేటర్ల యాజమాన్యాలు జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నాయి.

జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా విడుదల సందర్భంగా అభిమానులు బాణాసంచా కాలుస్తుండగా ఎన్టీఆర్ భారీ కటౌట్ కాలి బూడిదైన విషయం విదితమే. కొత్త సినిమాలు, ప్రముఖ హీరోలు నటించిన సినిమాలు విడుదల సందర్భంగా ప్రీమియర్ షోల సమయాల్లో తప్పనిసరిగా టికెట్లు ఉన్న ప్రేక్షకులను మాత్రమే లోనికి అనుమతిస్తున్నారు. ఈ మేరకు ఇటీవల ప్రముఖ హీరో పవన్‌కల్యాణ్ సినిమా హరిహరవీరమల్లు సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో ఎలాంటి అర్భాటాలు లేకుండా బాణాసంచా కాల్చే సంఘటనలు జరగకుండా 80 మంది పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకున్నారు. కాగా గురువారం విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ సినిమా విడుదల సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మనుమడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షురావు కల్వకుంట్ల తన స్నేహితులతో సినిమా చూడ్డానికి వచ్చారు. దీంతో ఎలాంటి ఆర్భాటం లేకుండా థియేటర్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సీసీ రోడ్ల ,స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందజేత

- మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.
జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని విజయపురి కాలనీ,సరస్వతి కాలనీ,సెవెన్ హిల్స్ కాలనీ,గణేష్ నగర్,శాంతి నగర్,పద్మావతి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.
సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.1కోటి 82లక్షలు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ఉప్పల్ హిల్స్ కాలనీ లో రూ 65 లక్షలు నిధులు మంజూరు చేయించి కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి , కాలనీ వాసులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ గారు,న్యూవిజయపురి కాలనీ అధ్యక్షులు లేళ్ల వెంకటేష్,నాగి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, నర్సింహ,ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి,సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ ,అక్కు రవి ,టి శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ రెడ్డి .రాజు చారి,మహేందర్ , టి విజయ్ సింగ్ . ఎం సత్యనారాయణ చారి . ఎం సుధాకర్ రెడ్డి,శ్రీనివాసుచందు, విమల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# చిలకటోనిపల్లి గ్రామ అంగన్వాడీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలి
- ఐసిడిసి సూపర్ వైజర్ నాగమణి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి లోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం అత్యంత ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీసీ సూపర్ వైజర్ నాగమణి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా నాగమణి మాట్లాడుతూ... తల్లి పాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నమని తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆమె చెప్పారు. గర్భవతులు సీజనల్ గా దొరికే విటమిన్ సి కలిగిన పోషకాహారం ఆకుకూరలు, పండ్లు తప్పనిసరిగా తీసుకోవడం వల్ల పెంచుకోవచ్చు, నిమ్మ జాతి పండ్లను తీసుకోవాలని వాడు తెలిపారు. పాలు, గుడ్డు, వేరు శనగలు, బెల్లం తీసుకోవడం వల్ల రక్తం పెరుగుతుందని ప్రతిరోజు ఆహారంతో పాటు ఐ వాట్ని తీసుకోవడం అలవర్చుకోవాలని వారు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని వారు సూచించారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తా గించకూడదని నాగమణి తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు యొక్క చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభి స్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని నాగమణి స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాద కరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమములో ఏఎన్ఎం తారాదేవి, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు గొంది మంజుల, ఆశా వసంత, ఆయా ఎం అంజమ్మ, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల ను విజయవంతం చేద్దాం

- సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల
- వి ఎస్. బోస్, సీపీఐ
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:

సమసమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 19 నుంచి 22 తేదీ వరకు నాలుగు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఘనంగా జరగనున్నాయని,మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో విడుదల చేశారు.
ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్ మాట్లాడుతూ వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని ఆయన అన్నారు. గడిచిన ఈ మూడేళ్లలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను వెలుగు లోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. తద్వారా గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 240 సీట్లకు కట్టడి చేయడంలో విజయం సాధించామని చెప్పారు. అసంఘటిత కార్మికుల వేతనాల పెంపు కోసం సిపిఐ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. అయితే అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తునే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తున్నామని చెప్పారు. ఇకముందు మరింత పెద్దఎత్తున ప్రజా పోరాటాలకు సన్నద్ధం కానున్నామని, ఇందుకు మహాసభల వేదికగా కార్యచరణను రూపొందించు కోనున్నామని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిసి బిల్లుకు బిజెపి పెద్ద అడ్డంకి అని విమర్శించారు. ఒక వైపు బిసి బిల్లుకు అడ్డుపడుతున్న బిజెపి మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిన బిసి బిల్లులను గత 4 నెలలుగా తొక్కి పెట్టడం సరికాదని, ఆర్డినెన్స్ ఆమోదం విషయంలో సైతం ఇదే విధంగా చేయడం సమాజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, లక్ష్మీ నారాయణ, బాబూరావు, సాంబశివరావు, మిరియాల సాయిలు,,జాన్, శ్రీనివాస్, ఎల్లయ్య,నర్సింగరావు,నాగేష్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్లలోకి నాలా మురుగునీరు పట్టించుకోని జిహెచ్ఎంసికి అధికారులు



- మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి, తెలంగాణ ముచ్చట్లు:

మల్కాజిగిరి డివిజన్, సర్దార్ పటేల్ నగర్ స్ట్రీట్ నెంబర్ 2 లో నాలా పై పైకప్పు (స్లాబ్) తొలగించి మరల నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు(స్లాబ్) నిర్మిస్తున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగి కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 1,2 & 3 లో ఉన్నటువంటి ఇళ్లలోకి నాలా లోని మురుగునీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు.
గతంలో కార్పొరేటర్ గా పని చేసిన నిరుగొండ జగదీష్ గౌడ్ ఈ నాల సమస్యపై ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు, కానీ ప్రస్తుత కార్పొరేటర్ శ్రవణ్ నాలాపై స్లాబు నిర్మించి సుమారు కాలనీలోని 100 నుండి 150 ఇళ్ల వరకు నష్టం కలిగించే విధంగా నాలాపై స్లాబ్ నిర్మాణం చేపడుతున్నారు. గతంలో ఇక్కడ ఉన్న డీ సి రాజు ఎటువంటి స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టవద్దని డిఈ, ఈఈ కి కాలనీ వాసుల అభిప్రాయం మేరకు పని చేయాలని అధికారులకు సూచించారు కానీ ఇప్పుడు కొత్త డి సి రావడం తో అధికారులు ఆ విషయాన్ని పెడచెవిన పెట్టి కాలనీలో నాలాపై స్లాబ్ నిర్మిస్తున్నారు.
శనివారం రోజు ఉదయం 11 గంటలకు జిహెచ్ఎంసి అధికారులు డిఈ.ఈఈ కాలనీలో సుమారుగా 20 మంది పోలీసులతో పహారా పెట్టి కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసి, వారిని బెదిరించి నాలాపై స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు.
విషయం తెలుసుకున్న అక్కడికి చేరుకుని ఇదేమిటనీ మాజీ కార్పొరేటర్ కాలనీవాసులు ప్రశ్నించగా కాలనీ వాసులపై దౌర్జన్యంగా అక్రమ కేసులు పెడతామని బెదిరించారు.
మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో మరియు పోలీసులతో మాట్లాడి నాలా సమస్యను సోమవారం రోజు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి కాలనీ వాసులతో వెళ్లి కమిషనర్ తో చర్చించి వారు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కమల్, జాకబ్, విశ్వనాథం, బాబన్న, శ్రీకాంత్, నీలం సతీష్, రాములు, విజయ్ ,జలాల్ భాయ్, రఘు ఇర్ఫాన్,జమాల్, మధుస్వాతి, పుష్పమ్మ,అనిత,నరసమ్మ, ఏమీనా, లలిత,అనురాధ,పద్మ, బుజ్జి,రాణి, మానియమ్మ,స్వరూప,స్వప్న,మధు,ముంతాజ్,జయమ్మ,లేఖ,అనురాధ,శిల్ప పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎంపీ



ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మంకెన రమేష్ ఇటీవల నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా శనివారం ఖమ్మం లోని వారి నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ మాజీ పార్లమెంటరీ నాయకులు నామా నాగేశ్వరావు, కనకమెడల సత్యనారాయణ, తన్నీరు రవి , ఆలస్యం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పోరేటర్ పర్యవేక్షించారు

- శాంతి సాయి జెన్ శేఖర్

నాచారం, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో శ్రీ రాఘవేంద్ర నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది.
సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపులైన్ లు జరిగిన గృహ అవసరాలకు సరిపోకపోవడంతో నూతన ఒక అడుగు సైజు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగింది.
డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాగానే సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ వర్క్ ఇన్స్పెక్టర్ శివ , బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, సంఘం యాదగిరి, మక్తాల శేఖర్ గౌడ్, కిట్టు, మరియు దేవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటరెడ్డి, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి కాలనీలోని సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

- బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

చిల్కానగర్, తెలంగాణ ముచ్చట్లు:


చిల్కానగర్ డివిజన్ లో ని ధర్మపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు సిసి రోడ్ల నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత సమయంలో సిసి రోడ్డుకు కావలసిన క్యూరింగ్ ని అదే విధంగా సిసి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, భాస్కర్ గుప్త, అనిల్, గోపాల్ రెడ్డి, దర్శన్ రెడ్డి, రుమీ, సునీత, భువన, మాధవి మొదలగు వారు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ను కలిసినా మౌలాలి డివిజన్ కాలనీవాసులు

మల్కాజ్గిరి , తెలంగాణ ముచ్చట్లు:

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలిసి మౌలాలి డివిజన్ లో మౌలిక వసతులను కల్పించాలని కాలనీ వాసులు సుధా నగర్ లోనీ సమస్యలు సీసీ రోడ్లు , బోర్వెల్ రిపేర్, విద్యుత్ సింగిల్ ఫేస్ టు త్రీ ఫేస్ కన్వెన్షన్ చేయించాలని, డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ, సత్యనారాయణ, నరేష్, నవాబ్, కాశీనాథ్, కాలనీ వాసులు సత్యనారాయణ, మల్లారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కీసర నూతన సీఐ ఆంజనేయులకి శుభాకాంక్షలు

- మాజీ వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సింహ ముదిరాజ్

కీసర, తెలంగాణ ముచ్చట్లు:

కీసర పోలీస్ స్టేషన్ బాధ్యతలు చేపట్టినందుకు సిఐ ఆంజనేయులు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వన్నీగూడ గ్రామ మాజీ వార్డు మెంబెర్ రాగులు బాలు నర్సింహా ముదిరాజ్, గ్రామ పెద్దలు రెడ్డబోయిన నగేష్ ముదిరాజ్ మరియు రాగులు పవన్ కుమార్ కీసర బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్ ముదిరాజ్ యువత ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## పారిశుద్ధ్య అంశాలపై చర్చించిన ఎంపీడీవో సురేష్ బాబు..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

స్థానిక తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో మండల పంచాయతీ సెక్రటరీలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో పి ఏం ఏ వై, సెక్రటరీల అటెండెన్స్, పంచాయతీలలో పారిశుద్ధ్య అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క పంచాయతీ సెక్రటరీ అటెండెన్స్ విషయంలో ఆలస్యం చేయకూడదని, స్థానిక ఎన్నికల ఓట్ల పరిశీలన పనులు త్వరితగతం చేయాలని, పి ఎం ఏ వై సర్వే ని వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు , డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని కీసర గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ, లక్ష 30 వేల రూపాయల చెక్కును శనివారం రోజున, మేడ్చల్ జిల్లా,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కోళ్ల కృష్ణ యాదవ్ కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రామిడి విజయ్ రెడ్డి, సీనియర్ నాయకుడు, మచ్చాని జంగయ్య యాదవ్, నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బండారి మల్లేష్ యాదవ్, తటాకం అభిలాష్, చర్లపల్లి కృష్ణారెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్, పోచబోయిన రాజు యాదవ్, కీసరగుట్ట ట్రస్ట్ సభ్యుడు,ప్రవీణ్ ముదిరాజ్,కందడి సత్తి రెడ్డి, మచ్చాని శ్రీశైలం యాదవ్, ముద్దం మల్లేష్ యాదవ్, దయానంద్ గౌడ్, కుమ్మరి కృష్ణ, పోచబోయిన శ్రీశైలం యాదవ్, మెట్టు అంజయ్య యాదవ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తాగునీరు, డ్రైనేజీ స్థానిక సమస్యల పై కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

- జెరిపోతుల ప్రభుదాస్

కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ మరియు ఇతర స్థానిక సమస్యల నిమిత్తం శాంతి నగర్, అన్నపూర్ణ కాలనీ, ఓల్డ్ మీర్పేట్ కాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి మరియు జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ ముందు ముందు కూడా నా నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ గౌడ్, నరసింహ, సంజయ్, రాకేష్, మధు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అదితి కోసం మెదక్ జిల్లా ఎంపిక

దేశంలో ఫార్మా పరిశ్రమల రంగంలో ఇంధన సామర్థ్య సాంకేతికతను ప్రోత్సహించేందుకు తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలను బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ(బీఈఈ) ఎంపికచేసింది. రాష్ట్రం నుంచి మెదక్ జిల్లాను ఎంపిక చేయగా, ఇతర రాష్ట్రాల నుంచి బద్ది, మడగావ్, అహ్మదాబాద్, బీదర్ జిల్లాలను బీఈఈ ఎంపికచేసింది. స్థిరమైన పారిశ్రామిక పద్ధతులను ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యుత్తుశాఖ, అసిస్టెన్స్ ఇన్ డిప్లాయింగ్ ఎనర్జీ ఎఫిషియంట్ టెక్నాలజీ ఇన్ ఇండస్ట్రీస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (అదితి) పథకాన్ని కేంద్రం రూపొందించింది. ఈ పథకం కింద రూ. వెయ్యి కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.










## శ్రద్ధ జూనియర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల లో ఘనంగా బోనాల ఉత్సవాలు

- ఉద్యమ గాయకులు కీ.శే.సాయి చందు సతీమణి రజిని

కీసర,తెలంగాణ ముచ్చట్లు:

దమ్మాయిగూడ మున్సిపాలిటీ,కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ జూనియర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బోనాల సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమ గాయకులు సాయి చందు సతీమణి రజిని విచ్చేసి కాలేజీ ప్రాంగణంలో ఒక మొక్క నాటి బోనాల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బోనమెత్తి విద్యార్థు లతో బోనాల పండుగ సంబరాలలో పాలుగోన్నారు.

సాయి చందు సతీమణి మాట్లాడుతూ సంబరాల్లో పాలుగొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కళాశాల్లో ప్రాంగణలో మొక్క నాటడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీసర మాజీ సర్పంచ్ మాధురి వెంకటేష్, గుర్రం శ్రీధర్ రెడ్డి, జర్నలిస్ట్ కర్రె గణేష్, భవాని శంకర్, గోరంటి ప్రవీణ్ , చినీంగని బాల్రాజ్, సుమన్ బన్నీ, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్న కాంగ్రెస్ నాయకులు

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:

మల్కాజ్గిరి నియోజకవర్గం లో ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణ బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మల్కాజ్గిరి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అభివృద్ధిని చూసి గౌతమ్ నగర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ శ్రేణులు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీ టైం వెంకటేష్, శ్రీనివాస్ కపూర్, ఎస్.సురేష్ .మెకానిక్. కుమారు , సాంబ తో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు అనిల్ తదితరులు ఉన్నారు.



## అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు

దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:



దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇందిరమ్మ కాలనీలో మార్కెట్ యార్డ్ దగ్గర కేఎల్ఆర్ వాటర్ ఫిల్టర్ నుంచి సైదులు ఇల్లు వరకు 5లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు బండ్లగూడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మాజీ ఉపాధ్యక్షులు గోవింద్ సింగ్, 4వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ దిలీప్ కుమార్, బి బ్లాక్ ప్రెసిడెంట్ ఈగశ్వేత, మాజీ వార్డ్ మెంబర్ బత్తుల సునీత సైదులు, మాజీ వార్డ్ మెంబర్ మణిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బజరంగ్ లాల్, కిషన్ సింగ్,1వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ శ్రీను, కొత్త రాజేశ్ గౌడ్, పోలు సాయి గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, 4వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ బాలమణి, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు కాలనీ వాసులు పాల్గొన్నారు.






## స్మార్ట్ కిడ్జ్ లో ఫ్రెండ్‌షిప్ డే జోష్..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

స్నేహబంధం విశిష్టతను తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుండి స్నేహబంధానికి విశిష్టత ఉందని తెలిపారు. ధనిక,పేద, కుల,మత, వర్గ బేధాలు లేకుండా స్నేహబంధం ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నారు అని తెలిపారు. పూర్వకాలంలో శ్రీకృష్ణుడు కుచేలుడు,దుర్యోధనుడుకర్ణుడు తదితరుల స్నేహాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సోషల్ మీడియా యుగంలోనూ స్నేహబంధాలు పదిలంగా, రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తులకు మొదట గుర్తుకొచ్చే బంధం స్నేహితులేనని, ఈ స్నేహాలు చిరకాలం ,జీవితాంతం మనుగడ సాగిస్తూనే ఉంటున్నాయని తెలిపారు.తమ పాఠశాలలో విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, దీని ద్వారా చిన్నతనం నుండే ఫ్రెండ్షిప్ విలువ తెలుసుకొని భవిష్యత్తులో మిత్ర బంధాన్ని కొనసాగిస్తూ ఆత్మీయంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం-03- ఆగస్టు 2025




# రాచకొండ కమిషనరేట్ పరిధిలో
# 2479 మంది బాల కార్మికులను రక్షించారు

◆ **రాచకొండ కమిషనర్ జి .సుధీర్ బాబు ఐపీఎస్**

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు**



రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆపరేషన్ ముస్కాన్11లో భాగంగా ఎహెచ్‌టియు బృందం, డివిజనల్ ముస్కాన్ బృందాలు, ఎల్&ఓ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేక శాఖ & ఎస్ఓటి మరియు అన్ని లైన్ విభాగాలతో పాటు రాచకొండ కమిషన్ పరిమితుల్లో బాల కార్మికులను (2479) రక్షించారు మరియు నిర్వహణ/ఉద్యోగిపై నమోదైన (530) ఎఫ్ఐఆర్ లు (1621) జిడి ఎంట్రీలు కేసులు

రాచకొండ కమిషనరేట్‌లో ఆపరేషన్ సమయంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, ప్రమాదకర వృత్తులలో సంభావ్య బాల కార్మికులు , కౌమారదశలను గుర్తించడంలో ఆపరేషన్ ముస్కాన్11 కార్యక్రమాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ విజయవంతంగా పూర్తి చేసింది.

నెల రోజుల పాటు జరిగిన ఈ ఇంటెన్సివ్ ఆపరేషన్ బాల కార్మికులు, భిక్షాటన మరియు వీధుల్లో దుర్బల పరిస్థితుల్లో మరియు ఇతర అసురక్షిత వాతావరణాలలో దొరికిన పిల్లలను గుర్తించి వారిని రక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రత్యేక డ్రైవ్ కోసం కమిషనరేట్ అంతటా మొత్తం (9) ప్రత్యేక డివిజనల్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు వివిధ వాణిజ్య సంస్థలు, ట్రాఫిక్ జంక్షన్లు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, నిర్మాణ స్థలాలు మరియు ఇతర అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు మరియు రెస్క్యూ ఆపరేషన్లను నిర్వహించాయి.

ఈ బృందాలు 24 గంటలూ పనిచేశాయి మరియు పిల్లల హక్కులు మరియు గౌరవాన్ని కాపాడటంలో అసాధారణ నిబద్ధతను ప్రదర్శించాయి.

ఈ కాలంలో, రాచకొండ కమిషనరేట్ పరిధిలో మొత్తం (2479) మంది పిల్లలను రక్షించారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్ తెలంగాణ రాష్ట్రంలోఅగ్రస్థానం లో ఉంది భారతదేశంలో అత్యధిక రెస్క్యూ యూనిట్ 45,321 దర్పన్ శోధనలు శోధించబడ్డాయి, ఇది తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శోధనలు రక్షించబడిన 2479 మంది పిల్లలు (2353 మంది బాలురు మరియు 126 మంది బాలికలు) అత్యధికంగా ఎఫ్ఐఆర్ లు 530 మరియు జిడి ఎంట్రీలు 1621, 530 కేసులలో 556 మంది ప్రతివాదులను అరెస్టు చేశారు.

దీనిలో తెలంగాణ రాష్ట్రంలో 1077 మంది, ఆంధ్రప్రదేశ్ నుండి 133 మంది పిల్లలు మరియు ఇతర రాష్ట్రాల నుండి (బీహార్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ మొదలైనవి) 1269 మంది పిల్లలు మరియు నేపాల్ దేశం నుండి 12 మంది పిల్లలు రక్షించబడ్డారు.ఈ ఆపరేషన్‌లో 14 ఏళ్లలోపు 109 ఏళ్లలోపు పిల్లలు,14 ఏళ్లు పైబడిన 2370 మంది పిల్లలను రక్షించారు.

ఇటుక బట్టీల పరిశ్రమలు, బోర్ బావులు, నిర్మాణ స్థలాలు, మెకానిక్ దుకాణాలు, పౌల్ట్రీ ఫామ్‌లు, గ్లాస్ వర్క్‌షాప్‌లు, హార్డ్‌వేర్ దుకాణాలు, బ్యాంగిల్ తయారీ పరిశ్రమ కార్ వాషింగ్ సెంటర్‌లు వంటి దుర్బల ప్రదేశాల నుండి పిల్లలను రక్షించారు.

విద్యను మానేసిన రక్షించబడిన పిల్లలను విద్యా శాఖల సహాయంతో ప్రాథమిక విద్య మరియు వృత్తి విద్యా కోర్సులలో చేర్చుకున్నారు

ఈ సంవత్సరం2025లో ఆపరేషన్ స్మైల్ 11 2025 & ఆపరేషన్ ముస్కాన్11 రెండింటిలోనూ, రాచకొండ కమిషనరేట్ 1002 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసింది మరియు మొత్తం 3550 మంది పిల్లలను రక్షించింది.

ఆపరేషన్ ముస్కాన్11 కాలంలో, ఎఫ్ఐఆర్ లు (530) కేసులు నమోదు చేసి సంబంధిత విభాగాలు అంటే బిఎన్ఎస్, చైల్డ్ అడోలెసెంట్ లేబర్ ప్రొహిబిషన్ & రెగ్యులేషన్ యాక్ట్ 1986 (కాల్పర్), జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద జి డి ఎంట్రీ (1621) కేసులు నమోదు చేశాయి, మైనర్ పిల్లలను వివిధ పనులలో నిమగ్నం చేసిన యాజమాన్యం/యజమానిపై, దీనిలో (556) మంది ప్రతివాదులను అరెస్టు చేసి వివిధ పని ప్రదేశాల నుండి పిల్లలను రక్షించారు, కాబట్టి నిర్వహణ/యజమాని కనీస వేతన చట్టాన్ని పాటించకుండా అనధికారిక మొత్తాన్ని చెల్లించడం ద్వారా (9) గంటలకు పైగా బాల కార్మికులతో సేవను ఉపయోగించుకుంటారు. కానీ, సాధారణ స్థానిక కార్మికులు దానిని అంగీకరించరు. ఆ తర్వాత, కంపెనీల యజమానులు ఇతర రాష్ట్రాల నుండి బాల కార్మికులతో సహా కార్మికులను తీసుకువచ్చి కార్మిక పనిలో దోపిడీ చేసేవారు, ఇది అమానవీయం మరియు కార్మిక చట్టాలకు విరుద్ధం.

ఈ ఆపరేషన్ ఫలితంగా, (2353) బాలురు మరియు (126) బాలికలతో సహా మొత్తం (2479) మంది పిల్లలను రక్షించారు. రక్షించబడిన ఈ పిల్లలలో, (1077) మంది తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు, అయితే (1390) మంది భారతదేశం అంతటా ఇతర రాష్ట్రాల నుండి వచ్చినట్లు గుర్తించారు. ముఖ్యంగా, (12) మంది పిల్లలు నేపాల్‌కు చెందినవారని తేలింది. నేరస్థులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునేలా, పోలీసులు పిల్లలను చట్టవిరుద్ధ కార్మిక పద్ధతుల్లో నిమగ్నం చేసిన యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లలో (530) ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు.

పైన పేర్కొన్న సహాయక చర్యలు మరియు అరెస్టులు రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో, రాచకొండ డి.సి.పి. మహిళా భద్రతా విభాగం టి. ఉషా రాణి ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో, ఎహెచ్‌టియు రాచకొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. దేవేందర్ & అతని బృందం, డివిజనల్ ఆపరేషన్ ముస్కాన్11 బృందాలు, స్థానిక పోలీస్ స్టేషన్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్లు మరియు సభ్యులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, లేబర్ డిపార్ట్‌మెంట్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ (అవ) మరియు చైల్డ్ లైన్ సభ్యుల సహాయంతో జరిగాయి.

బాల కార్మిక వ్యవస్థ నేరం. బాల కార్మికులకు సంబంధించిన ఏదైనా సమాచారం దయచేసి 100, 112 లేదా 1098 కు డయల్ చేయండి. ఈ సమీక్షా సమావేశంలో డిసిపి మహిళా భద్రతా టి. ఉషా, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ శ్రీ. ఏ. ఎం . రాజా రెడ్డి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా, ఏ .రమేష్, ఎంఈఓ, మల్కాజ్‌గిరి, నాచారంలోని ఎఎల్‌ఓ రేణుక, స్టేట్ కోఆర్డినేటర్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్, డిసిపిఓ ఎండి. ఇంత్యాజ్ రహీమ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.సాయి సుమన్, ఎహెచ్‌టియు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. దేవేందర్, అన్ని విద్య, కార్మిక శాఖల అధికారులు, ఎన్జిఓల చైల్డ్‌లైన్ మరియు (9) డివిజనల్ టీమ్ ఆఫీసర్లు, ఎహెచ్‌టియు సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల సమరానికి సిద్ధం కండి..

◆ **టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైరా టౌన్.. రానున్న స్థానిక సంస్థల సమరానికి బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు పిలుపునిచ్చారు శనివారం వైరాలోని వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు స్వగృహంలో మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి అధ్యక్షతనజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విరక్తి చెందరని రానున్న స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ కు మెజార్టీ సీట్లు రానున్నాయని గ్రామస్థాయిలో టిఆర్ఎస్ బలంగా ఉందని అన్నారు అనంతరం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల్లో గాని మున్సిపల్స్ లో గాని టిఆర్ఎస్కు భారీ మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని ఢిల్లీ పాలనని ప్రజలు దీని గమనిస్తున్నారని అన్నారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు సీనియర్ నాయకులు వనమ విశ్వేశ్వర రావు భూమాత కృష్ణమూర్తి కాపా మురళీకృష్ణ మాదినేని ప్రసాద్ లగడపాటి ప్రభాకర్ చక్రవర్తి మోటపోతుల సురేష్ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు భక్తుల లింగారావు ఏదునూరి శ్రీను తదితరు పాల్గొన్నారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్‌పై పెట్టిన కేసును ఉపసంహరించాలి

◆ **మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:**



హన్మకొండ జిల్లాలోని సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్‌పై ఐనవోలు పోలీసులు నమోదు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించాలంటూ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ, దశాబ్దకాలంగా వివిధ పత్రికల్లో పనిచేసిన రాజేందర్ ప్రస్తుతం తన సొంత పత్రిక నిర్వహిస్తున్నారని, ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ద్వారా ఉద్దేశపూర్వకంగా పోలీసులు ఒక యూట్యూబర్‌ను మద్దతుగా ఉపయోగించి రాజేందర్‌పై తప్పుడు కేసు నమోదయ్యిందని ఆరోపించారు.

నీతి, నిజాయితీతో జర్నలిజం చేస్తున్న వారిపై ఇలాంటి చర్యలు అనవసరమని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నవారిని వదిలేసి, జర్నలిస్టును లక్ష్యంగా చేసుకోవడం సబబుకాదన్నారు. ఈ కేసు వెనక కుట్ర ఉందని ఆరోపించిన ఆయన, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్‌లపై విచారణ జరిపించాలని, సంబంధిత తహసీల్దార్, ఎస్ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు .ఈ అంశంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టే అవకాశం ఉందని ఉపేందర్ హెచ్చరించారు.





# బాలల సదనం పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి....

◆ **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీకరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటిల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్లు లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శిశుగృహలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ భారతరాణిలతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని, ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు. బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు. బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను రెనోవేట్ చేస్తూ అక్కడ కౌన్సెలింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బాలల సదనంలోని పిల్లలకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సి.డబ్ల్యూ.సి. చైర్ పర్సన్ భారత రాణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు మంచి మనస్సు ఉన్న కలెక్టర్ లు రావడం మన అదృష్టం అని అన్నారు. యూ.పి.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలో జిల్లా కలెక్టర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని, కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.

పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని, బాలసదనంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి మేలు చేసేలా తయారు కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సి.డి.పి.ఓ., డిసిపిఓ విష్ణువందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

◆ **మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి**

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

నాచారం డివిజన్‌లోని ఇందిర పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవులతో పాటు ఇతర బాధ్యతలకు ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జ్‌లు అందజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం అవసరమని సూచించారు. చదువుతో పాటు ప్రతివారూ తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారాలనే దిశగా విద్యార్థులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ షాహనాజ్ బేగం మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వెంకటయ్య, మైబెల్లి, వైస్ ప్రిన్సిపాల్స్ అన్వర్, అఫ్సర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## జంగా రాఘవ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత శివశంకర్ రెడ్డి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ఆయిల్ అభివృద్ధి సమాఖ్య కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి హృదయపూర్వకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టి అనేక సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మకాన నిర్మాణ రంగ ప్రముఖులు, ఎస్ఆర్ఆర్ సంస్థ నిర్వహకులు వెల్గటి శివశంకర్ రెడ్డి, వంద పైన భూముల అభివృద్ధి సంస్థ నిర్వాహకులు ఇప్పలపెల్లి శివకుమార్ ప్రత్యేకంగా హాజరై దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని, పరస్పర స్నేహసౌభ్రాతృత్వంతో నిండిన శుభసంధర్భాలెన్నో అనుభవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మధు, శివ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బంధుమిత్రులు, సన్నిహితులు, రాజకీయ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ జంగా రాఘవ రెడ్డి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.

## నానో యూరియా, డిఏపి అవగాహన సదస్సులో పాల్గొన్న జేడీఏ పుల్లయ్య..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
వైరా మండల పరిధిలోని సోమవారం గ్రామంలో వైరా మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్ ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీ పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందన్నారు. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. అన్ని రకాల పంటలకు నానో యూరియా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు. పంట విత్తిన నెలరోజుల తరువాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తరువాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు, ఏఈవో రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# ట్రంప్ టారిఫ్‌లతో దేశ జీడీపీ ప్రగతికి బ్రేకులు

- **ఈసారి 6 శాతం దిగువకే పరిమితం కావచ్చన్న అంచనాలు**
- **ఫిచ్ రేటింగ్స్, నొమురా, బార్క్‌లేస్, ఏఎన్‌జెడ్ అందరిదీ ఇదే మాట**
- **ప్రభావితం కానున్న కీలక రంగాలు.. పడిపోనున్న పెట్టుబడులు**

వాణిజ్య ఒప్పందం కోసం భారత్ మెడలు వంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా విధించిన సుంకాలు.. దేశ జీడీపీ ప్రగతికి ప్రతిబంధకాలేనని మెజారిటీ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 25 శాతం టారిఫ్‌లుంటాయని ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202526) మొత్తం కొనసాగితే దేశ జీడీపీ ఈసారి 6 శాతం దిగువనే నమోదు కాగలదని ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారిప్పుడు. 20 నుంచి 40 బేసిస్ పాయింట్లు దిగజారవచ్చని అంతా అభిప్రాయపడుతున్నారు. ఏఎన్‌జెడ్ ఎకనామిస్టులు ధీరజ్ నీమ్, సంజయ్ మాథూర్ స్పందిస్తూ.. 'అమెరికా 25 శాతం టారిఫ్‌లు వచ్చే ఏడాది మార్చి 31దాకా అమలైతే భారత జీడీపీ వృద్ధిరేటు 40 బేసిస్ పాయింట్లు క్షీణించవచ్చు' అంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.1 శాతంగానే ఉంటుందని వారి అంచనా. దీంతో ట్రంప్ టారిఫ్ దెబ్బకు 5.5 శాతం దరిదాపుల్లోకి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే బార్క్‌లేస్ 30 బేసిస్ పాయింట్లు, నొమురా 20 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్నాయి. అలాగే ఫిచ్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం భారత జీడీపీ 6.3 శాతంగానే ఉండొచ్చని అంచనా వేసింది. మునుపు 6.4 శాతంగా ఉన్నది. ఇక పెట్టుబడులకూ ఇబ్బందేనని హెచ్ఎస్‌బీసీ ఆర్థికవేత్తలు చెప్తున్నారు.

**మోదీకి మిత్రుడి గట్టి షాక్ :** అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్.. తనకు గొప్ప మిత్రుడని చెప్పుకుంటూపోయిన ప్రధాని మోదీకి గట్టి షాకే తగిలింది. రష్యాతో స్నేహానికి చెక్ పెట్టకుండా, దానితో వాణిజ్య సంబంధాలను ఇంకా బలపర్చుకుంటున్నందుకుగాను ట్రంప్ ఏకంగా పెనాల్టీలనే విధించారు మరి. నిజానికి నువ్వానేనా అన్నట్టు టారిఫ్‌లతో కొట్టుకున్న అమెరికాచైనాల మధ్య కూడా ఈ జరిమానాలు చోటుచేసుకోలేదు. తన మాట వినడం లేదని చైనాపై టారిఫ్‌లను పెంచారే తప్ప.. ఏనాడూ పెనాల్టీలను మాత్రం ట్రంప్ విధించలేదు. కానీ భారత్‌పై పెనాల్టీలను వేశారు. దీంతో ఇది మోదీ దౌత్య వైఫల్యమేనన్న విమర్శలు అంతటా వినిపిస్తున్నాయిప్పుడు.

**భారత్‌పై తగ్గేదేలే.. :** భారత్‌సహా 69 దేశాలపై శుక్రవారం ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఈ మేరకు వైట్‌హౌజ్ నుంచి ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ విడుదలవగా, ఇందులో భారత్‌పై 25 శాతం టారిఫ్‌ను అలాగే కొనసాగించారు. కానీ, బంగ్లాదేశ్‌పై 35 శాతం నుంచి 20 శాతానికి, పాకిస్తాన్‌పై 29 శాతం నుంచి 19 శాతానికి సుంకాలను ట్రంప్ తగ్గించడం గమనార్హం. ఇక 10 శాతం నుంచి 41 శాతం వరకు ఆయా దేశాలపై టారిఫ్‌లు పడగా.. టాప్10 దేశాలపై 30 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలున్నాయి. ఈ దేశాల్లో సిరియాపై అత్యధికంగా 41 శాతం ఉంటే.. లావోస్, మయన్మార్‌లపై 40 శాతం, స్విట్జర్లాండ్‌పై 39 శాతం, ఇరాక్, సెర్బియాలపై 35 శాతం, అల్జీరియా, బోస్నియా, లిబియా, దక్షిణాఫ్రికాలపై 30 శాతం చొప్పున టారిఫ్‌లున్నాయి. బ్రెజిల్, బ్రిటన్‌పై 10 శాతం, జపాన్, ఇజ్రాయెల్, ఈయూలపై 15 శాతం చొప్పున ఉన్నాయి.



**1 కాదు.. 7 నుంచి :** టారిఫ్‌లతో ఠారెత్తిస్తున్న ట్రంప్.. వాటి అమలు విషయంలో పొంతన లేని ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆగస్టు 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని చెప్పగా.. ఇప్పుడు 7 నుంచి అమలవుతాయంటున్నారు. అయితే ఇది పొడిగింపు కాదని, కొత్త టారిఫ్‌ల వసూలుకు తగ్గట్టుగా కస్టమ్స్ శాఖ సిద్ధం కావడానికి మరింత సమయం ఇస్తున్నామని వైట్‌హౌజ్ వర్గాలు తెలిపాయి. కాగా, శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్‌గోయల్ ముంబైలో ఆయా రంగాల ఎగుమతిదారులతో సమావేశం కానున్నారు. వారి ఆందోళనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటారని సమాచారం.

**పెనాల్టీపై లేని స్పష్టత :** రష్యా నుంచి ఆయుధాలు, ముడి చమురును కొంటున్నందుకు అమెరికా అధినేత ట్రంప్.. భారత్‌పై విధించిన జరిమానా ఎంతన్న దానిపై స్పష్టత లేకుండా ఉన్నది. శుక్రవారం వైట్‌హౌజ్ వర్గాలు విడుదల చేసిన నూతన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లోనూ దీనిపై క్లారిటీ ఇవ్వలేదు మరి. కాగా, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని ఆలస్యం చేస్తున్న దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ సుంకాలతో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇలా జపాన్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్లను దారికి కూడా తెచ్చుకున్నారు. ఈ క్రమంలోనే భారత్‌పైనా బుధవారం 25 శాతం సుంకాలను ప్రకటించారు. అలాగే రష్యాతో వాణిజ్య సంబంధాలకుగాను పెనాల్టీలూ ఉంటాయని చెప్పినది విదితమే.

**రూ.3.5 లక్షల కోట్ల ఎగుమతులపై ప్రభావం.. :** అమెరికా విధించిన 25 శాతం టారిఫ్‌ల ప్రభావం.. ఆ దేశానికి వెళ్తున్న భారతీయ ఎగుమతుల్లో దాదాపు సగం ఎగుమతులపై పడవచ్చని అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం (202425) అమెరికాకు భారత్ నుంచి 86.5 బిలియన్ డాలర్ల వాణిజ్య ఎగుమతులు జరిగాయి. అయితే ఇందులో సగం ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్, పెట్రో ఉత్పత్తులు తదితరాల ఎగుమతులే. వీటిపై ఇప్పటికీ సుంకాల మినహాయింపున్నది. దీంతో అమెరికా సుంకాల ప్రభావం.. 40 బిలియన్ డాలర్ల (రూ.3.5 లక్షల కోట్లు) మేర జరిగే వస్తూత్పత్తుల ఎగుమతులపైనే ఉండొచ్చన్న అభిప్రాయాలు ఆర్థిక, వ్యాపారపారిశ్రామిక రంగాల విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. కాగా, అమెరికాతో వాణిజ్య ఒప్పందం త్వరలోనే కుదురుతుందన్న ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేస్తున్నది. ఈ నెల 25 నుంచి ఇరు దేశాల ప్రతినిధుల మధ్య 6వ విడుత చర్చలు జరుగబోతున్నాయి.

**ఇదీ సంగతి.. :** అమెరికా తమ దేశంలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచేసింది. ఇవి అమల్లోకి వస్తే ఆ దేశ మార్కెట్‌లో మన వస్తూత్పత్తుల ధరలు అమాంతం పెరిగిపోతాయి. ఇదే జరిగితే వాటి అమ్మకాలు భారీగా పడిపోతాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లోకి మనకు పోటీగా రకరకాల వస్తూత్పత్తులు వియత్నాం, థాయిలాండ్, బంగ్లాదేశ్‌ల నుంచీ వస్తున్నాయి. ఇదే సమయంలో భారత్ కంటే ఆయా దేశాలపై అమెరికా వేసిన సుంకాలు తక్కువగా ఉన్నాయి.

భారత్‌పై 25 శాతానికి మించి టారిఫ్‌లు పడుతుంటే వియత్నాం, బంగ్లాదేశ్‌లపై 20 శాతం చొప్పున, థాయిలాండ్‌పై 19 శాతంగానే ఉన్నాయి. ఫలితంగా అమెరికా మార్కెట్‌లో భారతీయ వస్తూత్పత్తుల కంటే తక్కువ ధరకే ఈ దేశాల ప్రోడక్ట్స్ అక్కడి వినియోగదారులకు లభిస్తాయి. అంతా వీటినే కొనేందుకు అవకాశం ఉంటుంది. చివరకు అమెరికాకు భారత్ నుంచి ఎగుమతులు తగ్గుతాయి. దానివల్ల ఇక్కడి పరిశ్రమల ఉత్పత్తి, వ్యాపారావకాశాలు, లాభాలు అన్నీ క్షీణిస్తాయి. అంతిమంగా ఉద్యోగఉపాధి అవకాశాలు దూరమై, పెట్టుబడులకూ వీలుండదు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థనే నష్టపరుస్తుంది. భారతీయ రత్నాలుఆభరణాలు, రిఫైనరీ, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్, ఔషధ, తోలు, రొయ్యల రంగాల ఎగుమతులపై అధికంగా అమెరికా టారిఫ్‌ల ప్రభావం. అమెరికాకు జరిగే రత్నాలుఆభరణాల ఎగుమతులపై 513.5 శాతం నుంచి 3038.5 శాతానికి పెరుగుతున్న సుంకాల భారం. ఆహార, వ్యవసాయోత్పత్తులపైనా 1415 శాతం నుంచి 2930 శాతానికి చేరుతున్న టారిఫ్‌లు. టెలికంపై 25 శాతం, దుస్తులపై 12 శాతం తోపాటు మరో 25 శాతం సుంకాలు. గత ఆర్థిక సంవత్సరం (202425) భారత్‌అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 186 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అమెరికాకు భారత వాణిజ్య, సేవా ఎగుమతులు 115.2 బిలియన్ డాలర్లుగా ఉంటే.. భారత్‌కు అమెరికా నుంచి 70.8 బిలియన్ డాలర్ల వాణిజ్య, సేవా దిగుమతులు జరిగాయి. అమెరికా వాణిజ్య లోటు 44.4 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ట్రంప్ టారిఫ్‌లతో అమెరికా కుటుంబాల సగటు ఖర్చులు స్వల్పకాలంలో 2,400 డాలర్లకు చేరవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేసింది. అల్పాదాయ కుటుంబాలకు 1,300 డాలర్లు, సంపన్న కుటుంబాలకు 5వేల డాలర్లదాకా నష్టం వాటిల్లవచ్చనీ అంటున్నది.

ట్రంప్ టారిఫ్‌లు అమెరికాకు భారతీయ ఎగుమతుల్ని తీవ్రంగానే దెబ్బతీయవచ్చు. గత ఆర్థిక సంవత్సరం అమెరికాకు భారతీయ వాణిజ్య ఎగుమతులు 86.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కానీ ఈ ఆర్థిక సంవత్సరం 60.6 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చు. తాజా సుంకాలతో భారత ఎగుమతులు 30 శాతం క్షీణించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అనిల్ అంబానీకి ఈడీ లుక్ అవుట్ నోటీస్ జారీ

రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. 3 వేల కోట్ల లోన్ మోసం కేసుకు సంబంధించి శుక్రవారం లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ ఈడీ సమన్లు జారీ చేసింది. అనంతరం మరుసటి రోజే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చింది. సాధారణంగా ఈడీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు దేశం విడిచిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తుంటారు. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచిపోవటానికి అవకాశం ఉండదు. ఒకవేళ వారు దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తే.. ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, ఇతర మార్గాల దగ్గర వారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటారు. కేసు విచారణ ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగడానికి లుక్ అవుట్ నోటీసులు ఉపయోగపడతాయి. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో అనిల్ అంబానీ దేశం విడిచిపోవడానికి లేకుండా పోయింది. ఆఖరికి ఎంత అర్జెంట్ బిజినెస్ పని మీద అయినా సరే.. బయటి దేశం వెళ్లాలంటే ఈడీ పర్మిషన్ కావాల్సిందే.



**కేసు వివరాలు :** 2017 నుంచి 2019 మధ్య కాలంలో రిలయన్స్ కంపెనీ యస్ బ్యాంకు నుంచి రూ.3వేల కోట్ల లోన్లు తీసుకుంది. ఈ రూ.3వేల కోట్లను అనిల్ అంబానీ దారి మళ్లించారన్న ఆరోపణలు ఉన్నాయి. లోన్ ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లకు పెద్ద మొత్తం నిధులు అందినట్లు ఈడీ కనుగొంది. రూ.3వేల కోట్ల లోన్ నిధుల మళ్లింపును క్విడ్ ప్రోకోగా తేల్చింది. జులై 24వ తేదీన ఈ కేసుతో సంబంధం ఉన్న 50 సంస్థలపైనా ఈడీ అధికారులు దాడులు చేశారు. దాదాపు మూడు రోజుల పాటు ఈ దాడులు కొనసాగాయి. కాగా, తాజాగా లుక్ అవుట్ నోటీస్ ఇవ్వడంతో అనిల్ అంబానీకి పెద్ద షాకే తగిలినట్లు బిజినెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## బీఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్ రూపాయికే నెల రోజుల 4జీ ప్లాన్

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఫ్రీడమ్ ప్లాన్ పేరుతో కేవలం రూపాయికే నెల రోజుల గడువుతో కూడిన 4జీ సేవల ప్లాన్‌ను శుక్రవారం ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్ పరిమిత కాలం పాటే అందుబాటులో ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది. బీఎసఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన 4జీ సేవలను ఈ మధ్యనే అందుబాటులోకి తీసుకు వచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భగా సంస్థ దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ సేవలను రూపాయికే నెల రోజులపాటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తోంది. బీఎసఎన్ఎల్ పోటీదారులైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఇదే తరహా ప్రీపెయిడ్ ప్లాన్‌ను నెలకు రూ.349399 స్థాయిలో అందిస్తున్నాయి.







## ట్రంప్ సుంకాల సెగ..! టారిఫ్‌లతో వృద్ధికి గండి..!

- **ఆరంభంలో సెన్సెక్స్ 787 పాయింట్లు పతనం**
- **296 పాయింట్ల నష్టంతో ముగింపు**

ట్రంప్ సుంకాల సెగతో భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీగా నష్టపోయింది. ఆరంభ ట్రేడిరగ్‌లో 787 పాయింట్లు క్షీణించి 81,000 దిగువకు జారిన సెన్సెక్స్.. మధ్యాహ్నం నుంచి మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి సూచీ 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడిరది. నిఫ్టీ 86.70 పాయింట్లు కోల్పోయి 24,768.35 వద్ద ముగిసింది. టెక్స్‌టైల్స్, ఆటో, ఫార్మా, ఐటీ రంగ షేర్లు అధిక అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.20 శాతం క్షీణించింది. సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ షేర్లు ఒక శాతానికి పైగా పతనమయ్యాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు 3.48 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కాగా, బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.85 శాతం వరకు నష్టపోయాయి.

# ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ



భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. ''భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం'' అని మోదీ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- రైతుల ఖాతాల్లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 20వ విడత విడుదల

ఆపరేషన్ సిందూర్ తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారణాసిలోని సేవాపురిలోని బనౌలి గ్రామంలో రూ.2,183.45 కోట్ల విలువైన 52 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. పలు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, రైతుల ఖాతాల్లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 20వ విడతను విడుదల చేశారు. బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆపరేషన్ సింధూరం సైనికుల పరాక్రమానికి నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రూపంలో దేశంలోని 10 కోట్ల మంది రైతు సోదరసోదరీమణుల ఖాతాలకు 21 వేల కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. కాశీ నుండి డబ్బు వెళ్ళినప్పుడు, అది స్వయంచాలకంగా మహాదేవుడి ప్రసాదంగా మారుతుంది'' అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చానని ప్రధాని మోదీ అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పుడు 26 మంది అమాయకులను అతి దారుణంగా చంపారన్నారు. ఈ ఘటనతో నా హృదయం బాధతో నిండిపోయిందన్నారు. అప్పుడు బాధిత కుటుంబాలన్నీ ఈ దుఃఖాన్ని భరించే ధైర్యాన్ని ఇవ్వాలని కాశీవిశ్వనాథ్‌ను ప్రార్థిస్తున్నానన్నారు. నా బిడ్డల సిందూర్‌కు ప్రతీకారం తీర్చుకుంటానని, చేసిన వాగ్దానం నెరవేరింది. మహాదేవ్ ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైంది.'' అని ప్రధాని తెలిపారు.

దురదృష్టవశాత్తు ఆపరేషన్ సిందూర్ విజయం మన దేశంలోని కొంతమందికి కడుపు నొప్పిని కలిగిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం ఉగ్రవాదుల స్థావరాలను నాశనం చేసిందనే వాస్తవాన్ని ఈ కాంగ్రెస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ తమాషాగా భావిస్తోంది. వాస్తవం ఏమిటంటే కాంగ్రెస్ ఉగ్రవాదుల పరిస్థితిని చూసి ఏడుస్తోంది. సిందూర్ ఎప్పుడైనా తమాషా కాగలదా? ఎవరైనా సిందూర్‌ను తమాషా అని పిలవగలరా? మనం ఉగ్రవాదులను చంపడానికి వేచి ఉండాలా? ఉగ్రవాదులను చంపడానికి పార్టీలను పిలవాలా? అని ప్రధాని మోదీ ప్రశ్నించారు. మహదేవుడు విశ్వనాథుడి ఆశీస్సులతో కాశీలో నిరంతరాయంగా అభివృద్ధి ప్రవాహం గంగమ్మతో పాటు ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పేరుతో చేసిన ప్రకటనలలో ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. రైతుల కోసం మేము చేసే ఏ ప్రకటనలనైనా నెరవేరుస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ప్రారంభించినప్పుడు, కాంగ్రెస్, ఎస్పీ వంటి అభివృద్ధి వ్యతిరేక పార్టీలు ఇది ఎన్నికల ప్రకటన అని అన్ని రకాల పుకార్లను వ్యాప్తి చేశాయి. నేటికీ ఈ నిరాశావాద వ్యక్తులు అభివృద్ధికి వ్యతిరేకంగా నిరాధారమైన ప్రకటనలు చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిలో ఒక్క విడత కూడా మిస్ కాలేదని ప్రధాని అన్నారు. ఇప్పటి వరకు రూ. 90 వేల కోట్లు ఉత్తర ప్రదేశ్‌కు పంపగా, రూ. 900 కోట్లు కాశీ రైతులకు అందాయన్నారు. మొత్తం రూ. 3.75 లక్షల కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని ప్రధాని మోదీ తెలిపారు. ఎటువంటి కమిషన్ లేదా మోసం లేకుండా రైతుల ఖాతాకు రూ. 900 కోట్లు బదిలీ చేసిన ఎంపీని మీరు ఎన్నుకున్నారు.యు మీకు శాశ్వత వ్యవస్థ లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఒక వ్యక్తి ఎంత వెనుకబడి ఉంటే అంత ఎక్కువ సహాయం లభిస్తుందనేది మా అభివృద్ధి నినాదమని ఆయన అన్నారు. మేము రూ. 21 వేల కోట్ల విలువైన ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజనను ప్రారంభించబోతున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఇప్పటివరకు, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రూ. 1.75 లక్షల కోట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పంటల మద్దతు ధరలో కూడా రికార్డు స్థాయిలో పెరుగుదల నమోదు చేసుకుందన్నారు.

# రష్యా ఆయిల్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు నిలిపివేసిందన్న డొనాల్డ్ ట్రంప్
- ట్రంప్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన కేంద్రం
- కొనుగోళ్లు ఆగలేదని, దేశ ప్రయోజనాల ప్రకారమే తమ నిర్ణయాలుంటాయని స్పష్టీకరణ
- ఏ దేశంతో సంబంధాలైనా సొంత ప్రాతిపదికనే ఉంటాయన్న విదేశాంగ శాఖ



రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోళ్లను నిలిపివేసిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే, ఈ ప్రచారాన్ని భారత ప్రభుత్వ వర్గాలు శనివారం తీవ్రంగా ఖండిరచాయి. రష్యా నుంచి చమురు దిగుమతులు ఆగలేదని, యథావిధిగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశాయి. వాషింగ్టన్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, ''రష్యా నుంచి భారత్ ఇకపై చమురు కొనడం లేదని నేను విన్నాను. అది నిజమో కాదో నాకు తెలియదు. కానీ, అదే జరిగితే మంచి పరిణామం'' అని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో రష్యా శాంతి ఒప్పందం కుదుర్చుకోని పక్షంలో, రష్యా నుంచి చమురు కొనే దేశాలపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని కూడా ఆయన హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వ వర్గాలు వెంటనే స్పందించాయి. ''భారత ఇంధన కొనుగోళ్లు పూర్తిగా దేశ ప్రయోజనాలు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల ఆధారంగానే జరుగుతాయి. భారత ఆయిల్ కంపెనీలు రష్యా నుంచి దిగుమతులు ఆపినట్లు మాకు ఎలాంటి సమాచారం లేదు'' అని ఉన్నతాధికారులు తేల్చిచెప్పారు. ఈ విషయంపై భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటన విడుదల చేయనప్పటికీ, ఆ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం దీనిపై పరోక్షంగా స్పందించారు. ''ఇంధన వనరుల విషయంలో మా విధానం గురించి అందరికీ తెలుసు. మార్కెట్‌లో లభ్యత, ప్రపంచ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుంటాం'' అని ఆయన తెలిపారు. ఏ దేశంతోనైనా తమ సంబంధాలు సొంత ప్రాతిపదికన ఉంటాయని, వాటిని మూడో దేశం కోణంలో చూడకూడదని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇండియన్ ఆయిల్ కార్ప్, హిందుస్థాన్ పెట్రోలియం వంటి కొన్ని భారత రిఫైనరీలు గత వారం స్పాట్ మార్కెట్ల నుంచి మధ్యప్రాచ్య గ్రేడ్‌ల వైపు మొగ్గు చూపాయని వచ్చిన నివేదికలపై అధికారులు స్పందిస్తూ, అది మార్కెట్‌లోని సాధారణ హెచ్చుతగ్గులలో భాగమే తప్ప విధానపరమైన నిర్ణయం కాదని వివరించారు.

# పాము కాటేసిన తల్లిని వీపుపై ఐదు కిలోమీటర్లు మోసిన బాలిక



**భువనేశ్వర్:** ఇంట్లో నిద్రిస్తున్న ఒక మహిళను పాము కాటేసింది. తల్లికి చికిత్స కోసం కూతురైన బాలిక ఎంతో ప్రయత్నించింది. సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో తల్లిని వీపుపై ఐదు కిలోమీటర్లు మోసింది. అయితే సకాలంలో చికిత్స అందకపోవడంతో ఆ బాలిక తన తల్లిని బతికించుకోలేకపోయింది. బీజేపీ పాలిత ఒడిశాలో ఈ విషాద సంఘటన జరిగింది. కంధమాల్ జిల్లాలోని మారుమూల డుమెరిపడ గ్రామానికి చెందిన బలమదు మారిa శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రించగా పాము కాటేసింది. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్ కోసం ఫోన్ చేశారు. కాగా, డుమెరిపడ గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో ఆ గ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల దూరం వరకు అంబులెన్స్ చేరుకున్నది. ఈ నేపథ్యంలో కుమార్తె అయిన బాలిక రజని తల్లిని వీపుపై ఐదు కిలోమీటర్లు మోసింది. బంధువులతో కలిసి అటవీ మార్గంలో నడిచింది. అక్కడి నుంచి మూడు కిలోమీటర్లు బైక్‌పై తల్లితో ప్రయాణించి అంబులెన్స్ ఉన్న సారముండికి చేరుకున్నది. మరోవైపు పాము కాటేసిన బలమదును తొలుత తుముడిబంద్ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత బలిగూడ సబ్ డివిజనల్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అయితే వైద్యం అందడంలో ఆలస్యం వల్ల ఆ మహిళ మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పోస్ట్‌మార్టం తర్వాత తల్లి మృతదేహాన్ని మంచంపై తమ గ్రామానికి ఆమె పిల్లలు మోసుకెళ్లారు. కాగా, సకాలంలో చికిత్స అందక గతంలో తండ్రిని, తాజాగా తల్లిని ఆ పిల్లలు కోల్పోయారు. దీంతో మారుమూల డుమెరిపడ గిరిజన గ్రామంలో విషాద వాతావరణం నెలకొన్నది. ఈ నేపథ్యంలో గ్రామానికి సరైన రోడ్డు మార్గం, మౌలిక సదుపాయాలు సమకూర్చని ప్రభుత్వంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పాతాళంలో దాక్కున్నా వదలం

- పాతాళ లోకంలో దాక్కున్నా ఉగ్రవాదులను వదలం
- అవసరమైతే భారత్ కాళభైరవుడిలా మారుతుందని స్పష్టీకరణ
- 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని వెల్లడి
- పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి

పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక భారత్‌పై దాడి చేసే ఉగ్రవాదులు పాతాళ లోకంలో దాక్కున్నా సరే వదిలి పెట్టే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని అణచివేసేందుకు అవసరమైతే భారత్ 'కాళభైరవుడి' రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచం భారతదేశ రుద్ర రూపాన్ని చూసిందని ఆయన వ్యాఖ్యానించారు.

శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ, ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించిందని, ఈ విజయాన్ని కాశీ విశ్వనాథుని పాదాల చెంత సమర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. '''ఆపరేషన్ సిందూర్' విజయాన్ని దేశంలోని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం చూసి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మన సైనికుల విజయాన్ని వారు ఓర్వలేకపోతున్నారు'' అని ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి ఫలానా రోజు ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించడం మన సైన్యాన్ని, అమరవీరులను అవమానించడమేనని మోదీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాల శక్తిని ప్రపంచం చూసిందని మోదీ అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణుల కారణంగా పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని తెలిపారు. త్వరలో ఈ క్షిపణులను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మరోసారి దుస్సాహసానికి పాల్పడితే, యూపీలో తయారైన క్షిపణులే ఉగ్ర స్థావరాలకు సమాధానం చెబుతాయని హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని, మహాదేవుణ్ణి పూజించే ఈ దేశం, అవసరమైనప్పుడు కాళభైరవుడిగా మారడానికి వెనుకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# పదో తరగతి, ఇంటర్ అర్హతతో రైల్వేలో 3115 ఉద్యోగాలు

ఈస్టర్న్ రైల్వే కోల్‌కతా.. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,115 అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఫిట్టర్, వెల్డర్, మెకానికల్, మెషినిస్ట్, కార్పెంటర్, పెయింటర్, లైన్‌మెన్, వైర్‌మెన్, ఆర్‌ఈఎఫ్ ఏసీ మెకానిక్, ఎలక్ట్రీషియన్.. విభాగాల్లో ఈ ఖాళీలను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 14, 2025వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఖాళీల వివరాలు..**

**హౌరా డివిజన్ పోస్టుల సంఖ్య: 659**
**లిలువా వర్క్‌షాప్ పోస్టుల సంఖ్య: 612**
**సీల్దా డివిజన్ పోస్టుల సంఖ్య: 440**
**కాంచ్రపార వర్క్‌షాప్ పోస్టుల సంఖ్య: 187**
**మాల్దా డివిజన్ పోస్టుల సంఖ్య: 138**
**అసన్‌సోల్ డివిజన్ పోస్టుల సంఖ్య: 412**
**జమలాపూన్ వర్క్‌షాప్ పోస్టుల సంఖ్య: 667**

పోస్టులను అనుసరించి పదో తరగతితో పాటు సంబంధిత విభాగంలో ఇంటర్, ఐటీఐలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి తప్పనిసరిగా 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా ఆగస్టు 14, 2025వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబర్ 13, 2025వ తేదీ రాత్రి 11.59 గంటలకు ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు తుది గడువు ముగుస్తుంది. దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తప్పనిసరిగా రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతల్లో సాధించిన మెరిట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఇతర వివరాలు ఈ కింది అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోండి.ఈ



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అంపైర్ ధర్మసేనపై నెటిజన్లు ఫైర్..!



ఇంగ్లండ్‌కు లబ్ధి చేకూర్చేలా ఫీల్డ్ అంపైర్ కుమార ధర్మసేన వ్యవహరించాడంటూ నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. టంగ్ విసిరిన ఇన్నింగ్స్13వ ఓవర్ రెండో బంతి సుదర్శన్ ప్యాడ్‌ను తాకింది. ఎల్బీ కోసం ఇంగ్లండ్ అప్పీలు చేసినా.. ధర్మసేన తోసిపుచ్చాడు. అంతవరకు ఆగకుండా...బంతి ప్యాడ్‌కు తాకేముందు బ్యాట్‌కు ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుందంటూ వేళ్ల ద్వారా సూచించాడు. దీంతో ఇంగ్లండ్ రివ్యూకు వెళ్లే ఆలోచనను విరమించుకొంది. ఇలా ఆతిథ్య జట్టుకు ధర్మసేన ఒక రివ్యూ మిగిల్చేందుకు సహకరించాడని నెటిజన్లు తప్పుబడుతున్నారు.

# ఐపీఎల్ హీరోను కాదని శార్దూల్‌కు కెప్టెన్సీ.. సీనియర్ల కథ ముగిసినట్టేనా..?



దేశవాళీ క్రికెట్ పండుగ(2025 26)కు సమయం సమీపిస్తున్న వేళ ఐపీఎల్‌లో విజయవంతమైన శ్రేయాస్ అయ్యర్ కు మరో షాక్. ప్లే ఆఫ్స్ కింగ్‌గా పేరొందిన అతడిని కాదని శార్దూల్ ఠాకూర్ ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు వెస్ట్ జోన్ సెలెక్టర్లు. శుక్రవారం పేస్ ఆల్‌రౌండర్ సారథిగా దులీప్ ట్రోఫీ కోసం 15మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. ఇందులో ముంబై ఆటగాళ్లే ఏడుగురు ఉండడం విశేషం. భారత భావి కెప్టెన్‌గా కితాబులందుకున్న అయ్యర్‌కు దులీప్ ట్రోఫీలో మాత్రం చుక్కెదురైంది. ఈ మధ్యే ముగిసిన ఐపీఎల్ పద్దెనిమిదో సీజన్‌లో తన నాయకత్వ పటిమతో పంజాబ్ కింగ్స్ ను ఫైనల్ చేర్చిన అతడికి వెస్ట్ జోన్ కెప్టెన్సీ దక్కలేదు. జాతీయ జట్టకు దూరమై డొమిస్టిక్ క్రికెట్‌పైనే ఆశలు పెట్టుకున్న వెటరన్ ఆటగాళ్లు అజింక్యా రహానే, ఛతేశ్వర్ పూజారాలకు మాత్రం స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. సెలెక్టర్లు ఎంపిక చేసిన స్క్వాడ్‌లో అయ్యర్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్, యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ రంజీ వీరుడు సర్ఫరాజ్ ఖాన్ కూడా ఉన్నారు. ఆగస్టు 28న బెంగళూరు వేదికగా దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. గత సీజన్‌లో విజేతగా నిలిచిన సౌత్ జోన్ డిఫెండిరగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది.

వెస్ట్ జోన్ స్క్వాడ్ : శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, ఆర్య దేశాయ్, హార్విక్ దేశాయ్, శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్, జైమీత్ పటేల్, మనన్ హింగ్రజియా, సౌరభ్ నవాలే, షామ్స్ ములానీ, తనుష్ కొతియాన్, ధర్మంద్రసిన్హ జడేజా, తుషార్ దేశ్‌పాండే, అర్జాన్ నగ్వసాలా.

# మెకింటోష్ హ్యాట్రిక్



కెనడా సంచలన స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ ప్రపంచ అక్వాటిక్ చాంపియన్‌షిప్స్‌లో అదరగొడుతోంది. ఈ పోటీల్లో ఆమె మూడో స్వర్ణం కొల్లగొట్టింది. గురువారం జరిగిన మహిళల 200 మీ. బటర్‌ఫ్లైలో 18 ఏళ్ల మెకింటోష్ అగ్రస్థానంలో నిలిచింది. కాగా..ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో మెకింటోష్ ఇప్పటికే 400 మీ. ఫ్రీస్టయిల్, 200 మీ. వ్యక్తిగత మెడ్లేలో స్వర్ణాలు నెగ్గింది. ఈక్రమంలో ఐదు స్వర్ణాల మైకేల్ పెల్ప్స్ రికార్డుకు ఆమె గురి పెట్టింది.

# విడాకులపై మౌనం వీడిన చాహల్..!



భారత క్రికెటర్ యజువేంద్ర చాహల్.. తన భార్య ధనశ్రీకి విడాకులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఓ దశలో సోషల్ మీడియాలో అందర్నీ అట్రాక్ట్ చేసిన ఆ జంట.. అయిదేళ్ల వివాహ బంధానికి బ్రేకప్ చెప్పింది. ఆ సమయంలో చాహల్ చీటింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు ఎలా తన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీశాయో అతను చెప్పాడు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని వెల్లడిరచాడు. చాహల్, ధనశ్రీలు 2020లో పెళ్లి చేసుకున్నారు. కానీ ఇద్దరూ కెరీర్ దృష్ట్యా బ్రేకప్ అయ్యారు. అయిదేళ్లకే విడిపోయారు. అయితే విడాకుల విషయాన్ని కొన్నాళ్లు దాచారు. ఆ సమయంలో చాహల్‌పై చీటింగ్ ఆరోపణలు వచ్చాయి. విడాకులు తీసుకున్న సమయంలో తనను చీటర్ అని ఆరోపించారని, కానీ తన జీవితంలో ఎవర్నీ చీట్ చేయలేదన్నాడు. తాను అలాంటి వ్యక్తిని కాదన్నాడు. తనకన్నా నమ్మకమైన వ్యక్తి మరొకరు ఉండరన్నాడు. నాతో క్లోజ్‌గా ఉన్నవాళ్ల కోసం నా గుండె నుంచి ఆలోచిస్తానన్నాడు. ఇస్తానే తప్ప, తానేమీ డిమాండ్ చేయనన్నాడు. ఎవరికీ ఏమీ తెలియనప్పుడు, వాళ్లు నిందించడం మొదలుపెట్టారని, అప్పుడు మనం ఆలోచనల్లోకి వెళ్లాల్సి వస్తుందని చాహల్ అన్నాడు. తనకు ఇద్దరు చెల్లెల్లు ఉన్నారని, వాళ్లతో కలిసి చిన్నతనం నుంచి పెరిగానని, మహిళలను ఎలా గౌరవించాలో తెలుసు అని, వాళ్లను గౌరవించే పద్ధతులను పేరెంట్స్ నేర్పించారని, నా చుట్టూ ఉన్న వ్యక్తుల నుంచి జీవిత పాఠాలు నేర్చుకున్నానని, తన పేరును మరొకరితో జోడిరచి రాయడం, అది కేవలం వ్యూవ్స్ కోసం మాత్రమే రాస్తారని చాహల్ తెలిపాడు. వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు రావడంతో తన మానసిక ఆరోగ్యం కొంత ఒడిదిడుకులకు లోనైందన్నారు. ఎన్నో రాత్రులు నిద్రలేకుండా గడిపినట్లు చెప్పాడు. డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు తెలిపాడు. కొన్ని సందర్భాల్లో సూసైడ్ చేసుకోవాలన్న ఆలోచనలు వచ్చినట్లు వెల్లడిరచాడు. జీవితం మీద విరక్తి వచ్చిందని, రోజూ రెండు గంటల పాటు ఏడ్చేవాడినని, కేవలం రెండు గంటలు మాత్రమే నిద్రపోయేవాడినని, అలా 50 రోజులు జరిగిందన్నాడు. క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవాలనుకున్నానని, క్రికెట్‌లో బిజీగా ఉండడం వల్ల ఏకాగ్రత కుదరలేదన్నాడు. తనకు కలిగిన సూసైడ్ ఆలోచనల్ని తన స్నేహితుడితో షేర్ చేసుకున్నట్లు తెలిపాడు. కొన్ని సందర్భాల్లో భయం వేసిందన్నాడు.

# పట్టుబిగించిన కివీస్



జింబాబ్వేతో తొలి టెస్ట్ రెండోరోజే న్యూజిలాండ్ పట్టుబిగించింది. ఆతిథ్య జట్టును మొదటి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే పరిమితం చేసిన కివీస..ఓవర్‌నైట్ 92/0తో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించి 307 పరుగులకు ఆలౌటైంది. కాన్వే (88), మిచెల్ (80), యంగ్ (41) రాణించారు. ఇక..158 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన జింబాబ్వే రెండో రోజు ఆఖరికి 31/2తో కష్టాల్లో పడిరది.




Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in